# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.01.08.2025.

## వృద్ధురాలిని నమ్మించి మోసం చేసిన కేసులో నిందితునికి "రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష " మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని మాచవరం పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ **106/2022** సెక్షన్ 420, 506 IPC కేసులో నిండితుడైన విజయవాడ మాచవరం సిద్దార్థ నగర్ ఏరియాకు చెందిన పాటిబళ్ల విశ్వనాద్ (50 సం.) పై నేరం ఋజువైనందున ది.**01.08.2025** వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.కరీముల్లా గారు నిందితునికి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి ఫిర్యాది వయస్సు 81 సంవత్సరాలు, ఫిర్యాదికి పిల్లలు లేకపోవడంతో పక్కన ఉండే రవి అనే అతన్ని పెంచుకున్నట్లు, ఫిర్యాది యొక్క ఆర్థిక లావాదేవీలను రవి చూసుకునేవాడని, ఈ క్రమంలో బిజినెస్ పెట్టుకోవడానికి కొంత నగదు తీసుకున్నట్లు, వ్యాపారం లో నష్టం రావడంతో వారి మధ్య దూరం పెరిగినట్లు ఈ నేపథ్యంలో రవి మిత్రుడైన పాటిబళ్ల విశ్వనాద్ (47 సం) ఫిర్యాదికి దగ్గరై ఆమెకు సంబంధించిన లవాదేవీలను చూస్తున్నట్లు ఈ క్రమంలో ఆమెను నమ్మించి రవి నుండి హాని ఉంటుందని డబ్బులు నగలు ఉన్న బ్యాంక్ లాకర్ తన పేరు మీద మార్చుకున్నట్లు, కొంత నగదు కూడా తీసుకున్నట్లు వాటి గురించి అడిగితే ఇవ్వను ఎం చేసుకుంటావో చేసుకో, ఎక్కువ చేస్తే నిన్ను చంపేస్తాను అప్పుడు ఎవ్వరికి సమాధానం చెప్పాలిసిన అవసరం ఉండదు అని

బెదిరించినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై మాచవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి బి.నాగమణి గారు క్రైం.నెంబర్ **106/2022** సెక్షన్ 420, 506 IPC గా కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

సదరు సంఘటనపై దర్యాప్తు అనంతరం ది.**25.03.2022** వ తెదిన అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిండితుడైన విజయవాడ మాచవరం సిద్దార్థా నగర్ ఏరియాకు చెందిన పాటిబళ్ల విశ్వనాద్ (50 సం.) పై నేరం ఋజువైనందున ది.**01.08.2025** వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.కరీముల్లా గారు నిందితునికి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి ఎన్.ఉమావతి గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు, మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో నలుగురు సాక్షులను విచారించడం జరిగింది.

-- XX --